



◆కందుకూరు మున్సిపాలిటీలో 120 కోట్లతో అభివృద్ధి పనులు
◆ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు వెల్లడి
◆రాబోయే మూడేళ్లలో ఊహించలేనంత అభివృద్ధి చేస్తా
◆35 ఏళ్ల క్రితం నిర్మించిన కాలువలు,రోడ్ల స్థానంలో కొత్త నిర్మాణాలు
◆1.91కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ఇంటూరి

# కందుకూరు చరిత్రను మార్చేలా ఒక ప్రణాళికతో ముందుకు వెళుతున్నాం

**కందుకూరు శిఖర జనసాక్షి:**కందుకూరు పట్టణంలో 35 సంవత్సరాల క్రితం నిర్మించిన డ్రైనేజీ కాలువలు,అనేక రోడ్లు ప్రస్తుతం శిధిలావస్థలో ఉన్నాయి.వాటి స్థానంలో కొత్తవి నిర్మించే పనులు మొదలుపెట్టాం.మున్సిపాలిటీ సంపూర్ణ అభివృద్ధిని ప్రజల కోరుకుంటున్నారు. అందుకు తగినట్టుగానే,కందుకూరు చరిత్రను మార్చేలా ఒక ప్రణాళిక ప్రకారం ముందుకు వెళుతున్నామని స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు.కందుకూరులోని పలు వార్డులలో 1.91కోట్ల నుడా నిధులతో చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే నాగేశ్వరరావు శనివారం శంకుస్థాపన చేశారు. అజ్మల్ హుస్సేన్ హాస్పిటల్ వద్ద శిలాఫలకాన్ని ఆయన ఆవిష్కరించారు.ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ తాను ఎమ్మెల్యే అయిన ఈ 22 నెలల కాలంలో మున్సిపాలిటీ పరిధిలో 120కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు వెల్లడించారు.రాష్ట్ర ప్రభుత్వం,నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ సహకారంతో పనులు జరుగుతున్నాయన్నారు.రాబోయే మూడేళ్లలో ఊహించలేని రీతిలో అభివృద్ధి పనులు జరుగుతాయని,వేగంగా అభివృద్ధి చెందుతున్న మున్సిపాలిటీలలో ఒకటిగా కందుకూరును తీర్చిదిద్దనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.పట్టణంలో డివైడర్లు,సెంట్రల్ లైటింగ్,ప్రధాన రోడ్ల విస్తరణ పనుల్లో ఎక్కడా రాజీ పడడం లేదని,ట్రాఫిక్ సమస్యనుంచి ప్రజలకు విముక్తి కలిగించడానికి ప్రత్యేకంగా దృష్టిపెట్టి పనులు చేయిస్తున్నట్లు ఎమ్మెల్యే ఇంటూరి చెప్పారు. వ్యాపారులు,పట్టణ ప్రజలు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే.అనూష,డీఈ గణపతి,పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు,రూరల్ అధ్యక్షుడు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, పట్టణ మాజీ అధ్యక్షుడు పిడికిటి వెంకటేశ్వర్లు,అన్న క్యాంటీన్ చైర్మన్ ఉన్నం కొండలరావు,రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధు,రాష్ట్ర ముస్లిం మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ,రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్,నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి చదలవాడ కొండయ్య,కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ రూబీ,పార్టీనేతలు కూనం నరేంద్ర, వడ్డెళ్ళరవిచంద్ర,మురారిశెట్టి సుధీర్,కోట నరసింహం,కొత్త వెంకటేశ్వర్లు,శ్రీకాంత్,కంకణాల వెంకటే శ్వర్లు,తాతా లక్ష్మీనారాయణ,గుర్రంఅల్లూరయ్య, ఇమ్మడిశెట్టి సుబ్బారాయుడు, పబ్బిశెట్టిరాజా, ఇస్కాల మధు,గొల్లశ్రీను,అనుమాలశెట్టి శ్రీకాంత్,ఇస్కాల మురళి,మురారిశెట్టి వెంకటేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ సలాం,నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షుడు షేక్ మున్నా,నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు కల్లూరి శైలజ,నియోజకవర్గ తెలుగు ప్రొఫెషనల్ వింగ్ అధ్యక్షురాలు పువ్వాడిమౌనిక,నియోజకవర్గ బీసీసెల్ అధ్యక్షుడు ముచ్చు శ్రీను,పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు సవిడిబోయిన వెంకటకృష్ణ, అశ్విని,కాంట్రాక్టర్ గొంది నరసింగరావు,కాకుమాని మాల్యాద్రి,తెల్లప్రోలు రామకృష్ణ, దండేశ్రీను,పలు వార్డుల అధ్యక్షులు,అనుబంధ సంఘాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.







# వైభవంగా మాలకొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి జయంతి వేడుకలు









**కందుకూరు శిఖర జనసాక్షి:**రాష్ట్రంలో ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం మా లకొండ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి జయంతి సందర్భంగా శనివారం భక్తులు పొటెత్తారు. వేలాదిగా భక్తులు తరలివచ్చిన శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహా స్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.వేకువజాము నుంచి కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు-సౌజన్య దంపతులు స్వామి, అమ్మవార్ల సేవలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.కందుకూరు ప్రాంత ప్రజల ఇష్టదైవం శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి కరుణాకటాక్షాలు నియోజకవర్గ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని స్వామి అమ్మవార్లను ఎమ్మెల్యే దంపతులు ప్రార్థించారు.ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్, ప్రకాశం జిల్లా ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి.చీరాల శాసనసభ్యులు ఎంఎం కొండయ్య యాదవ్,ఇంకా పలువురు ప్రముఖులు స్వామివారిని దర్శించుకున్నారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కొండపైనే తిరుగుతూ భక్తుల కోసం చేసిన ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు.అంతరాలయం లోపల,బయట క్యూలైన్లు, అమ్మవారి దర్శనానికి కొండపైకి వెళ్లేదారి,కళ్యాణకట్ట,పొంగళ్ళు పెట్టుకునే గొడుగు బండ వంటి రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అధికారులకు సూచనలు చేస్తున్నారు.ముఖ్యంగా భక్తులకు తాగునీరు, వైద్యసదుపాయాలు నిరంతరం అందేలా ఎమ్మెల్యే చర్యలు తీసుకుంటున్నారు. కొండపై పార్కింగ్ విషయంలో జాగ్రత్తగా ఉండాలని,ట్రాఫిక్ సమస్య రాకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు పోలీసులు ఆదేశాలు ఇచ్చారు.







Printed by HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL),PRAKASAM/ ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Published by YARAMALA NAGABHUSHANAM, Dr.No.1-9-1, BADEVARIPALEM, VALETIVARI PALEM MANDAL, PRAKASAM, ANDHRAPRADESH - PIN. 523113. RNI : APTEL/26/A1736, E-mail :yaramala786@gmail.com